వాయిస్ టుడే
Special
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
ఆదివారం, నవంబరు 2, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## సమీకరణాలు మారాయి
## మున్నూరు కాపుల ఆశల నెరవేర్పు
## దిశగా కాంగ్రెస్ అడుగు ముందుకు



తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ కాంగ్రెస్ కేబినెట్‌లో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం పునరుద్ధరణ అనివార్యమైందనే చర్చ వేగంగా సాగుతోంది. వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు మళ్లీ హాట్‌టాపిక్గా మారింది. పార్టీ వర్గాల్లో ఇప్పుడు వినిపిస్తున్న మాట "ఆది శ్రీనివాస్‌కి అమాత్య యోగం (మంత్రి యోగం) జాగృతమైంది!"



# ఆదికి అమాత్యయోగం?

**హైదరాబాద్**
**వాయిస్ టుడే ప్రత్యేక ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో నిలిచిన ప్రజానాయకుడు. ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ, ప్రతిపక్షాల విమర్శలను ధైర్యంగా ఎదుర్కొన్న ఆయన "అసెంబ్లీ టైగర్"లిగా ఖ్యాతి పొందారు. ప్రభుత్వ విప్‌గా ఆయన ప్రదర్శించిన క్రమశిక్షణ, ప్రతిభ ౦ పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టిని ఆకర్షించాయి.

### మున్నూరు కాపుల ప్రాతినిధ్యం - కాలానుగుణ అవసరం

రెడ్ల తర్వాత తెలంగాణలో అత్యంత బలమైన సామాజిక వర్గం మున్నూరు కాపులు. అయితే ప్రస్తుత కేబినెట్లో ఈ వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడం రాజకీయంగా ప్రశ్నార్థకమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి కేసీఆర్ పాలన దాకా, ప్రతి ప్రభుత్వంలో ఈ వర్గానికి స్థానం ఉండేది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ లోటు స్పష్టమవుతోంది.

ఇటీవల మున్నూరు కాపు సంఘ నాయకులు, బీసీ ప్రతినిధులు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్‌లను కలిసి ఆది శ్రీనివాస్‌కు మంత్రిపదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రజలతో అనుబంధం - వేములవాడ అభివృద్ధి ప్రతీక

వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిలో ఆది శ్రీనివాస్ పాత్ర విశేషం. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ ఆలయ అభివృద్ధి, రోడ్లు, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్య రంగాలు ౦ అన్నింటిలోనూ ఆయన కృషి స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజలతో గాఢ అనుబంధం ఉన్న నాయకుడిగా ఆయనకు విస్తృత ప్రజాదరణ ఉంది.

### బండి సంజయ్ ప్రభావానికి కాంగ్రెస్ కౌంటర్ BRSకి చెక్!

ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీలు ఉన్న నేపథ్యంలో, బీసీ వర్గానికి ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రత్యేకించి బీజేపీ నేత బండి సంజయ్ కూడా మున్నూరు కాపు వర్గానికి చెందినవారే కావడంతో, కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అదే వర్గం నుంచి ఆది శ్రీనివాస్‌ను ఎంపిక చేయాలని చూస్తోంది. ఇది బండి సంజయ్ ప్రభావాన్ని సమతుల్యం చేసే లి"కౌంటర్ మువ్"లిగా భావిస్తున్నారు. ఇదే సమయంలో, BRS పార్టీ కూడా ఈ వర్గాన్ని మళ్లీ తన వైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ముందుగా అడుగు వేసి మున్నూరు కాపుల మనసులు గెలుచుకోవాలని భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ నిర్ణయం కీలకంగా మారవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## వాయిస్ టుడే స్పెషల్ స్టోరీ

### జూబ్లీహిల్స్‌లోనూ మున్నూరు కాపుల ప్రభావం

హైదరాబాద్ నగర రాజకీయ సమీకరణాల్లో కూడా మున్నూరు కాపు ఓటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మున్నూరు కాపులు ముస్లిం వర్గం తరువాత రెండవ అతిపెద్ద ఓటు శాతం కలిగి ఉన్నారు. సుమారు 35 వేలకుపైగా ఓటర్లతో ఈ వర్గం ఎన్నికల్లో గెలుపు తాళాలు తిప్పగల శక్తిగా గుర్తించబడింది. ఈ ఓటు బలం కారణంగానే అన్ని రాజకీయ పార్టీలు ఈ వర్గాన్ని ఆకర్షించే ప్రయత్నంలో ఉన్నాయి. కాంగ్రెస్ కూడా ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని మున్నూరు కాపులకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం ఇవ్వాలని చూస్తోంది.

### కాంగ్రెస్ అంతర్గత అభిప్రాయం

పార్టీ ఉన్నత నాయకత్వ వర్గాల వ్యాఖ్యానం స్పష్టంగా చెబుతోంది . "బీసీ బిడ్డగా, ప్రజానాయకుడిగా, విశ్వసనీయ కాంగ్రెస్ సైనికుడిగా ఆది శ్రీనివాస్‌కు మంత్రిపదవి ఇవ్వడం సమాజ సమతుల్యతకు అవసరం!"

### మున్నూరు కాపుల ఆకాంక్షలు .. నెరవేర్పు దశలో

తెలంగాణ రాజకీయ చరిత్రలో మున్నూరు కాపులకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని గుర్తించి, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటు తీర్చబోతోందన్న నమ్మకం పార్టీ వర్గాల్లో బలపడుతోంది.



**రాజకీయ విశ్లేషకుల అంచనా**

**"ప్రస్తుత సమీకరణాల ప్రకారం ఆది శ్రీనివాస్‌కి అమాత్య యోగం ఖాయం.. కాంగ్రెస్‌లో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం పునరుద్ధరించబడే సమయం దగ్గరపడింది!"**

